హైదరాబాద్
24-9-2023
సంపుటి:08
సంచిక: 360
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# కాంగ్రెస్ టికెట్లు ఖరారు కాలేదు

- 50 శాతానికిపైగాస్థానాలకు అభ్యర్థులతో
- తొలి జాబితా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి ఠాక్రే
- అయిపోయాయన్న ప్రచారాన్ని నమ్మొద్దు.. పార్టీ సీఈసీ చెప్పే వరకు నిరాశపడొద్దు
- అప్పుడే టికెట్ వచ్చేసిందని ఉత్సాహపడితే కోయిల ముందే కూసినట్టు అవుతుంది
- ప్రజాభిప్రాయం మేరకే ఎంపిక.. ప్రజల తిరుగుబాటు కేసీఆర్ కుటుంబాన్ని ఉప్పెనలా కమ్మేస్తుంది
- కవితను అరెస్టు చేయించి.. 2 నెలలు జైల్లో పెట్టి ఎన్నికలలో గెలవాలని కేసీఆర్, మోదీల డ్రామా: రేవంత్



న్యూఢిల్లీ, కాంగ్రెస్ అభ్యర్థులు ఇంకా ఖరారు కాలేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. ఖరారు అయ్యారని జరుగుతున్న ప్రచారాలను నమ్మొద్దని చెప్పారు. శనివారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) ఆమోద ముద్ర వేసిన తర్వాత మొదటి జాబితా వెల్లడవుతుందని, కాబట్టి ఇప్పటికిప్పుడు టికెట్ వచ్చిందనో రాలేదనో సంతోషంతో లేదా నిరాశతో ఉండాల్సిన అవసరం లేదని సూచించారు. సీఈసీ ఆమోదించిన అభ్యర్థులకు పార్టీ బీ–ఫామ్ ఇస్తుందని, అప్పటి వరకు మార్పులకు చేర్పులకు అవకాశముంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా టికెట్ వచ్చిందని ఉత్సాహపడితే కోయిల ముందే కూసినట్లవుతుందని, ఎవరైనా టికెట్ రాలేదని బాధపడితే దుఃఖమే మిగులుతుందన్నారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశమై అభ్యర్థుల ఎంపికపై చర్చించిందని, అన్ని వివరాలను క్రోడీకరించి నివేదిక తయారుచేసే వరకు ప్రక్రియ వచ్చిందని తెలిపారు. "రాజకీయంగా మాకున్న ఒత్తిళ్లతో, వాళ్లతో అనుబంధంతో ఎవరైనా వచ్చి మా టికెట్ ఏమైందని అడిగితే అయిపోయిందని చెబుతాం. దాని అర్థం టికెట్ ఖరారైనట్లు కాదు. టికెట్లను నిర్ణయించేది సీఈసీ. ఆ కమిటీ సమావేశం ఎప్పుడు ఉంటుందో ఇప్పటి వరకు తేదీయే ఖరారు కాలేదు" అని వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయి సర్వే, ప్రజల అభిప్రాయం ప్రకారమే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెప్పారు. బెదిరించి టికెట్ల కోసం దరఖాస్తులు చేయించలేదన్నారు. ఒకటే దరఖాస్తు వస్తే వారికే టికెట్ ఇవ్వాలన్న నిబంధన ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తున్నామన్న నమ్మకం

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు

### చంద్రబాబు అరెస్ట్ అరాచాకానికి పరాకాష్ట

### టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్

విజయవాడ,సెప్టెంబర్23: రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు జరుగుతుందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్ వ్యాఖ్యలు చేశారు. బాబు అరెస్ట్ అరాచాకానికి పరాకాష్ట అన్నారు. కక్షపూరిత రాజకీయాలు చెల్లవని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. శనివారం జైభీం భారత్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన

- మిగతా 2వ పేజీలో




# ప్రిలిమ్స్ మళ్లీ రద్దు

### గ్రూప్-1 నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యం చూపిందన్న హైకోర్టు

### వెబ్‌నోట్, కౌంటర్‌లో అభ్యర్థుల సంఖ్య వేర్వేరుగా ఎలా ఉంటుంది?

### ఇది లక్షల మంది భవిష్యత్‌ను నిర్ణయించే పరీక్ష

### అందుకే ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నామన్న న్యాయమూర్తి

### అన్ని జాగ్రత్తలతో మళ్లీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టీకరణ

### దీనిపై వచ్చే వారం అప్పీలు చేస్తామని టీఎస్‌పీఎస్సీ వెల్లడి

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దు చేసింది. అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ తీసు కోకపోవడం, ఫొటో లేకుండానే ఓఎంఆర్ షీట్లు ఇవ్వడం సరికా దని స్పష్టం చేసింది. అంతేకాదు పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్యను వేర్వేరుగా వెల్ల డించడం టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోంద ని పేర్కొంది. అభ్యర్థుల సంతకాలు మారినా ఇన్విజి లేటర్లు గమనించకపోవడాన్ని తప్పుబట్టింది. నోటి ఫికేషన్‌లో ఇచ్చిన మార్గదర్శకాలను పాటించని కారణంగా ఒక్క మెరిట్ అభ్యర్థి అర్హత కోల్పోయినా న్యాయ సమ్మతం, సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. ఈ మేరకు గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తున్నామని తీర్పు ఇచ్చింది. అన్ని జాగ్రత్తలు తీసుకుని తిరిగి పరీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. మరో వైపు హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ తీర్పుపై వచ్చే వారం డివిజన్ బెంచ్ వద్ద అప్పీల్ చేయ నున్నట్టు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. అక్రమాలకు తావిస్తోందంటూ..: జూన్ 11న జరిగిన గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష సందర్భంగా అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోలేదని, అది అక్రమాలకు తావిచ్చేలా ఉందం టూ అభ్యర్థులు బి.ప్రశాంత్, బండి ప్రశాం త్, జి.హరికృష్ణ హైకోర్టులో పిటిషన్ వేశారు. లోపాల పై చర్యలు తీసుకోవాలని జూన్ 13న టీఎస్‌పీ ఎస్సీకి వినతి పత్రం ఇచ్చినా ఎలాంటి చర్యలూ చేపట్టలేదని వివరించారు. ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసిన మళ్లీ నిర్వహించేలా ప్రభు త్వాన్ని, టీఎస్ పీఎస్సీని ఆదేశించాలని కోర్టును కోరారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గిరిధర్‌రావు వాదనలు వినిపించారు. "బయోమెట్రిక్ తీసుకోని కారణంగా పలు తప్పిదాలకు చోటిచ్చి నట్టు అయింది. హాల్‌టికెట్ నంబర్, ఫొటో లేకుం డానే ఓఎంఆర్ షీట్లు ఇచ్చారు. ఓఎంఆర్ షీట్లను మార్చేం దుకు ఇది అవకాశం ఇచ్చిందంటూ పిటిషనర్లు కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చినా ఎలాం టి చర్యలు తీసుకోలేదు. అప్పటికే ఒకసారి లీక్ అయి మళ్లీ పరీక్ష నిర్వహిస్తున్న సమయంలో పకడ్బందీగా వ్యవహరించాల్సిన టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంగా

- మిగతా 2వ పేజీలో

## మల్కాజిగిరి నుంచే పోటీచేస్తా..

### కార్యకర్తల కోసం ప్రాణత్యాగానికి సిద్ధమే

### కావాలనే సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు

### ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



వేరే నియోజకవర్గం నుంచి మైనంపల్లి పోటీ చేస్తారంటూ వస్తున్న వదంతులపై ఆయన స్పందించారు. తనపై కావాలనే కొందరు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మల్కాజిగిరి నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్, మేడ్చల్ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నానంటూ వదంతులు పుట్టిస్తున్నారని పేర్కొన్నారు. పలువురు కార్యకర్తలు

2లో



## వ్యవస్థలను తాకట్టు పెట్టేలా వ్యవహరించకూడదు

### రిమాండ్ ఖైదీ గురించి ఇలా మాట్లాడవచ్చా?

### పోచారం వ్యాఖ్యలపై బొత్స సత్యనారాయణ

అమరావతి,సెప్టెంబర్23: తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చంద్రబాబు అరెస్టుపై చేసిన వ్యాఖ్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. రాజ్యాంగ పదవిలో ఉండి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలు సరికాదంటూ పేర్కొన్న ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ.. పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రిమాండ్ ఖైదీగా ఉన్న వ్యక్తి

- మిగతా 2వ పేజీలో

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టు తీర్పు

### సుప్రీంలో చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు

### ఢిల్లీలో న్యాయవాదుల బృందంతో లోకేశ్ చర్చలు






న్యూఢిల్లీ,సెప్టెంబర్23: టీడీపీ అధినేత చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ పిటిషన్ కాపీని చంద్రబాబు తరపు లాయర్లు అందజేశారు. సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. దర్యాప్తు తుది దశలో జోక్యం చేసుకోలేమంటూ క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసి పుచ్చింది. సెక్షన్ 482 కింద దాఖలైన వ్యాజ్యంలో మినీ ట్రయల్ నిర్వహించలేమని హైకోర్టు తెలిపింది. సీమెన్స్‌కు నిధుల విడుదలకు సిఫారసులతో నిధుల దుర్వినియోగమని హైకోర్టు పేర్కొంది. ఇది అస్పష్టమైన వ్యవహారమని, నిపుణులతో చర్చించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. 17(ఏ) చంద్రబాబుకు వర్తిస్తుందని సుప్రీంలో దాఖలు చేసిన పిటిషన్‌లో చంద్రబాబు తరపు లాయర్లు పేర్కొన్నారు. ఎపిలో చుక్కెదురు కావడంతో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సీఐడీ విచారణపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. సీఐడీ విచారణ కొట్టేయాలంటూ క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చే ఛాన్స్ ఉంది. క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన తరపున లాయర్లు సుప్రీకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఇప్పటి వరకు ఏపీలో ఉన్న కేసు ఇప్పుడు ఢిల్లీకి చేరింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్‌లోని కోర్టుల్లో వరుస షాక్‌లు తగిలాయి. విజయవాడ ఏసీబీ కోర్టు, హైకోర్టుల్లో చంద్రబాబుకు ఊరట లభించ లేదు. సీఐడీ పిటిషన్‌తో చంద్ర బాబుకు రెండు రోజుల పాటు కస్టడీకి విజయవాడలోని ఏసీబీ కోర్టు అనుమతింది. ఇక ఈ కేసును కొట్టివేయాలంటూ చంద్ర బాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేస్తూ తీర్పు వెలువ రించింది. ఇకపై ఈ కేసులపై సుప్రీంకోర్టులోనే తేల్చుకోవాలని చంద్రబాబు లాయర్ల బృందం నిర్ణయానికి వచ్చింది. నిన్నటి నుంచి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపిన తర్వాత సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ ఫైల్ చేశారు. హైకోర్టులో పిటిషన్ కొట్టివేసిన తర్వాత టీడీపీ లీగల్ టీమ్

- మిగతా 2వ పేజీలో

# రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు

- మొదటిపేజీ తరువాయి

అఖిల పక్ష సమావేశంలో పట్టాభి మాట్లాడుతూ... స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి ప్రభుత్వం అసత్యాలు చెబుతోందని మండిపడ్డారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం పెట్టి దళితులను మేలు చేస్తున్నట్లు మాయ చేస్తున్నారన్నారు.వాస్తవాలు ప్రజలకు చెప్పాలనే 40 డాక్యుమెంట్లను తాము ప్రజల ముందు ఉంచామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక వెబ్ సైట్ కూడా తీసుకువచ్చామ న్నారు. జగన్ నేడు 10వ బెయిల్ వార్షికోత్సవం జరుపుకుంటున్నారని.. నేటి సమావేశంలో జగన్ బెయిల్ వార్షికోత్సవంపై తీర్మానం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లిన వ్యక్తి నేడు అవినీతిపై నీతులు చెబుతున్నారన్నారు. గత నాలుగేళ్ల జగన్ చేయని స్కామ్స్ లేవన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై సీబీఐ దర్యాప్తు చేయాలని గోదావరి ఒడ్డున ఉన్న ఒక స్వయం ప్రకటిత మేధావి అడుగుతున్నారని ఆయన తెలిపారు. ాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, దాడులు ఆ మేధావికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతి చేస్తే నాలుగున్నరేళ్లు ఏం చేశారని అడిగారు. చంద్రబాబును ఎదుర్కోలేక ప్రజల నుంచి ఆయనను దూరం చేయాలనే అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రాజకీయాల్లో జగన్ పాత్ర స్పైడర్ సినిమాలో విలన్ పాత్ర అని అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినా ఒకవైపు న్యాయ పోరాటం చేస్తూనే మరొకవైపు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో టీడీపీ తప్పకుండా పెద్దన్న పాత్ర పోషిస్తుందని తెలిపారు. చంద్రబాబు అరెస్టును అన్ని పార్టీల నాయకులు ఖండించారన్నారు. నాలుగేళ్ళ నుంచి న్యాయస్థానికి హాజరుకాకుండా పారిపోతున్న వ్యక్తి జగన్ అని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర భవిష్యత్ కోసం నారా, నందమూరి కుటుంబాలు పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని కొమ్మారెడ్డి పట్టాభి స్పష్టం చేశారు.


# మల్కాజిగిరి నుంచే పోటీచేస్తా..

- మొదటిపేజీ తరువాయి

ఇవాళ భారీగా తరలిరావడంతో మైనంపల్లి నివాసం వద్ద సందడి నెలకొంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి.. మైనంపల్లిని హన్మంతరావును .. హస్తం పార్టీలోకి ఆహ్వానించారు. తమకు పదవులు ముఖ్యం కాదని.. కార్యకర్తలే ముఖ్యమని మైనంపల్లి స్పష్టం చేశారు. అవసరమైతే వారి కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమని వెల్లడించారు. తమ కోసం బయటకు వచ్చిన కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మల్కాజిగిరి నియోజకవర్గం నుంచే పోటీ చేస్తాను. కొందరు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని పుకార్లు పుట్టిస్తున్నారు. పదవులు ముఖ్యం కాదు.. కార్యకర్తలే ముఖ్యనామి అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శుక్రవారం బీఆర్ఎస్? పార్టీకి రాజీనామా చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ మల్కాజిగిరి అభ్యర్థిగా మైనంపల్లిని.. ఇటీవల భారత్ రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. అయితే తనకు మల్కాజిగిరి, కుమారుడికి మెదక్ టికెట్?ను ఆయన ఆశించారు. కుమారుడు రోహిత్?కు మెదక్ టికెట్ ఇవ్వలేదనే అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు మంత్రి హరీశ్?రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం పట్ల బీఆర్ఎస్ అధిష్ఠానం కూడా మైనంపల్లి హన్మంతరావుపై ఆగ్రహంతో ఉంది.మైనంపల్లి హన్మంతరావు వ్యాఖ్యలను కేటీఆర్, కవితతో పాటు పలువురు నాయకులు బహిరంగంగానే ఖండించారు. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి అభ్యర్థిని మారుస్తారని ఓ వైపు.. మైనంపల్లి కాంగ్రెస్?లో చేరతారని మరోవైపు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత్ రాష్ట్ర సమితిని? వీడుతున్నట్లు మైనంపల్లి హన్మంతరావు అధికారికంగా ప్రకటించారు.ఇటీవలేమైనంపల్లి హన్మంతరావు తిరుమలలో బీఆర్?ఎస్? కీలక నేత, మంత్రి హరీశ్?రావుపై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. మెదక్? నియోజకవర్గంలో హరీశ్?రావు పెత్తనమేంటని ఆయన ప్రశ్నించారు. మెదక్‌లో మంత్రి నియంతగా వ్యవహరిస్తున్నారని.. ఆయన తన గతం గుర్తుంచుకోవాలని అన్నారు. అక్కడి నుంచి తిరిగివచ్చిన అనంతరం మైనంపల్లి.. మల్కాజిగిరి, మెదక్ నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తాను ఏ రాజకీయ పార్టీని దూషించనని.. ప్రాణం పోయే వరకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని ఆయన వివరించారు. మెదక్ జిల్లాలో రామాయంపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచానని.. తనకు మెదక్ ప్రజలు రాజకీయ భిక్ష పెట్టారని మైనంపల్లి హన్మంతరావు గుర్తు చేశారు. ఆ తర్వాత తెలంగాణ కోసం టీడీపీకి రాజీనామా చేసి.. టీఆర్?ఎస్?లో చేరానని అన్నారు. ఉద్యమంలో ప్రజలంతా కలిస్తే తెలంగాణ సాకారమైందని.. ప్రాణం పోయే వరకు మాటపైన ఉంటానని స్పష్టం చేశారు. ఎవరైనా తన జోలికి వస్తే ఉపేక్షించనని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో
# హైకోర్టు తీర్పు

- మొదటిపేజీ తరువాయి



చంద్రబాబుతో చర్చించింది. చంద్రబాబుతో న్యాయవాది లక్ష్మీనారాయణ ములాఖత్ అయ్యారు. సీఐడీ కస్టడీ, క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన అంశాలను చంద్రబాబుకు వివరించారు. సుప్రీంకోర్టును ఆశ్రయించడంపై బాబుతో చర్చించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీలోని అంశాలను టీడీపీ లీగల్ టీమ్ అధ్యయనం చేసి సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న నారా లోకేష్.. సుప్రీంకోర్టు న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నారు. సుప్రీంకోర్టులో తీర్పు వచ్చేంతవరకు ఢిల్లీలోనే లోకేష్ ఉండనున్నారని తెలుస్తోంది. సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట వస్తుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. సుదీర్ఘ వాదనల తర్వాత హైకోర్టు చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. ఆధారాలున్న ఈ కేసులో క్వాష్ పేరిట ఇప్పుడు మినీ ట్రయల్ నిర్వహించలేమని స్పష్టం చేసింది. 2021 నుంచి ఇప్పటివరకు 140 మంది సాక్షులను సీఐడీ విచారించిందని తెలిపింది. దాదాపు 4వేల డాక్యుమెంట్ ఆధారాలను పరిశీలనలోకి తీసుకున్నట్టు వెల్లడించారు. ఈ కేసు అన్ని రకాలుగా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాల్సిందని కోర్టు భావిస్తోందన్నారు. ఈ కేసును క్వాష్ పేరిట నిలిపివేయలేమని... దర్యాప్తును నిలువరించలేమని అభిప్రాయపడింది. ఈ పరిస్థితుల్లో నిందితులకు ఎలాంటి ఊరట కలిగించలేమని... దీనికి సంబంధించిన అన్ని పిటిషన్లు డిస్మిష్ చేస్తున్నట్టు తీర్పు చెప్పింది. ప్రస్తుతం చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలులో సిఐడీ అధికారులు విచారిస్తున్నారు.

# ప్రిలిమ్స్ మళ్లీ రద్దు

- మొదటిపేజీ తరువాయి

వ్యవహరించింది. ఓఎంఆర్ షీట్‌పై ఫొటో లేదు. 2022 అక్టోబర్‌లో ప్రిలిమ్స్ సందర్భంగా తీసుకున్న చర్యలు, సూచనలు తాజా పరీక్ష సందర్భంగా చేపట్టలేదు. ఓఎంఆర్ షీట్‌పై, హాల్‌టికెట్‌పై నందని అనే అభ్యర్థిని సంతకం సరిపోలకున్నా పరీక్షకు అనుమతించారు. భరత్ అనే మరో అభ్యర్థి విషయంలోనూ ఇలాగే జరిగింది. ఇలాంటి లోపాల కారణంగా అభ్యర్థులు అక్రమాలకు పాల్పడేందుకు అవకాశం ఇచ్చినట్లు అయింది. అందుకే తాజా ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించేలా ఆదేశించాలి" అని కోర్టుకు విన్నవించారు.

**పకడ్బందీగా నిర్వహించామంటూ..**

టీఎస్‌పీఎస్సీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. "గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణకు కమిషన్ అన్ని పకడ్బందీ చర్యలు తీసుకుంది. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా ఏర్పాట్లు చేసింది. బయోమెట్రిక్ తీసుకోలేదన్న ఆరోపణ సరికాదు. ఆధార్, పాన్, ఎన్నికల కార్డు వంటి ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులతో హాల్‌టికెట్లను సరిపోల్చాకే.. అభ్యర్థులను పరీక్ష రాసేందుకు ఇన్విజిలేటర్లు అనుమతించారు. ఒక అమ్మాయి సంతకంపై పిటిషనర్ లేవనెత్తిన అభ్యంతరం సరికాదు. పెళ్లికాక ముందు ఇంటిపేరుకు, పెళ్లి తర్వాత ఇంటి పేరు మారడంతో సంతకంలో తేడా వచ్చింది. పిటిషన్ వేసిన ముగ్గురు అభ్యర్థులు తప్ప ఎవరూ ప్రిలిమ్స్ రద్దు కోరలేదు. వీరి కోసం లక్షల మందిని ఇబ్బంది పెట్టడం సముచితం కాదు. ఈ పిటిషన్‌ను కొట్టివేయాలి. ప్రిలిమ్స్ ఫలితాలు వెల్లడించి, మెయిన్ నిర్వహించేలా టీఎస్‌పీఎస్సీకి అనుమతి ఇవ్వాలి" అని విజ్ఞప్తి చేశారు.

**ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే..**

అభ్యర్థుల తరఫున జూన్ 21న న్యాయవాది బి.నర్సింగ్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి ఆగస్టు 3న తీర్పును రిజర్వు చేశారు. శనివారం వెలువరించారు. "ప్రిలిమ్స్ అనేది స్క్రీనింగ్ టెస్ట్ మాత్రమేనని అనుకున్నా.. ఇందులో అర్హత పొందినవారే 1:50 నిష్పత్తిలో మెయిన్ పరీక్షలకు ఎంపికవుతారు. ఈ క్రమంలో టీఎస్‌పీఎస్సీ లోపాలు, అలసత్వం కారణంగా.. కొందరు మెరిట్ అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపిక కాకుండా పోయే అవకాశం ఉంది. లక్షల మంది భవిష్యత్‌ను నిర్ణయించే పరీక్ష ఇది. అందుకే ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా ఉండేందుకు జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాం. ఎలాంటి లోపాలు, అలసత్వం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని తిరిగి ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని స్పష్టం చేస్తున్నాం. బయోమెట్రిక్ తీసుకోకపోవడం, పరీక్షకు హాజరైన అభ్యర్థుల వివరాలను ధ్రువీకరించుకోకుండానే టీఎస్‌పీఎస్సీ కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాం. జూన్ 28న వెబ్‌నోట్‌లో పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్యను 2,33,506గా పేర్కొన్నారు. జూలై 12న దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో ఈ సంఖ్యను 2,33,248గా వెల్లడించారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమర్థనీయం కాదు. అభ్యర్థులు అక్రమాలకు పాల్పడినట్టు నేరుగా ఆధారాలు లేకున్నా.. అందుకు అవకాశమిచ్చేలా పరీక్ష నిర్వహణ సాగిందని స్పష్టమవుతోంది. టీఎస్‌పీఎస్సీ అలసత్వం కారణంగానే సంతకాలలో వ్యత్యాసమున్న వారూ పరీక్ష రాశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కొందరు అభ్యర్థుల సంతకాల ఆధారాలను కూడా అందజేశారు" అని తీర్పులో పేర్కొన్నారు.

**గ్రూప్-1 లీకేజీపై పెండింగ్‌లో పిటిషన్**

ఇక గ్రూప్-1 ప్రిలిమ్స్ పేపర్ లీకేజీ దర్యాప్తును సీబీఐకి అప్పగించాలంటూ హైకోర్టులో దాఖలైన పిల్ ఇంకా పెండింగ్‌లో ఉంది. ఆ పిటిషన్‌లో గత నెల విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం.. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది కూడా..

# ఈ నెల 30న రాష్ట్రానికి మోదీ

హైదరాబాద్,: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన ఖరారైంది. ఈ నెల 30న రాష్ట్రానికి మోదీ రానున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో మధ్యాహ్నం 12 గంటలకు ఐటీఐ మైదానంలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొననున్నారు. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగే బహిరంగ సభా వేదిక నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సభను పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పెద్ద ఎత్తున జన సమీకరణకు ప్లాన్ చేస్తోం ది. అయితే ఈ సభ ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర నేతలైన జితేందర్ రెడ్డి, ఆచారి పర్యవేక్షిస్తున్నారు. ఇక రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ నేతలు ఇప్పటికే అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీని గ్రామాల్లోకి తీసుకెళ్లి ప్రచారాలు చేస్తున్నారు. కేసీఆర్ సర్కార్ ప్రభుత్వ తీరును, కాంగ్రెస్ ఇటీవల విడుదల చేసిన గ్యారెంటీలపై విమర్శలు చేస్తూ.. ప్రజల్లో అవగా హనను కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ప్రధాని మోదీ పర్యటన అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలు కూడా రాష్ట్రానికి రానున్నారు. వివిధ జిల్లాల్లో నిర్వహించనున్న బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. అయితే ఈ మేరకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి.. రాష్ట్ర నేతలతో సమావేశమై ఎన్నికల కార్యాచరణను ఖరారు చేయనున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక ఈ నెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 119 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా మూడు మార్గాల్లో బస్సు యాత్రను నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే మొదటి ప్రణాళిక వేసింది. కానీ ప్రస్తుతానికైతే ఆ బస్సు యాత్రలను పోస్ట్‌పోన్ చేసింది. అయితే ఈ బస్సు యాత్రల స్థానంలో అన్నీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా మూడు, నాలుగు సభలను నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనబోయే.. సభలను రాజకీయ సభలు గానే పరిగణిస్తూ వాటిని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది.అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభల తేదీలను.. ఒకటీ రెండు రోజుల్లో ఫిక్స్ చేసే అవకాశాలు కనపిస్తున్నాయి. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి సభలను ప్రారంభించి.. పార్టీ ముఖ్య నేతలు, కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు పాల్గొ నేలా షెడ్యూల్ చేయాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించింది. అయితే కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఒకటీ రెండు రోజుల్లో ఉండనున్నట్లు సమాచారం. అయితే ఇలాంటి నేపథ్యంలో బీజేపీ అభ్యర్థుల జాబితాను వీలైనంత త్వరగా అక్టోబర్ మొదటి వారంలో బయటపెట్టడానికి సిద్ధమవు తున్నారు రాష్ట్ర బీజేపీ నేతలు. వాస్తవానికి నియోజక వర్గానికి ముగ్గురు లేదా నలుగురి పేర్లను గుర్తించి.. ఆ తర్వాత సర్వేలు, వివిధ పార్టీ నేతల అభిప్రాయాలను పరిగణ నలోకి తీసుకున్న తర్వాతే ఎంపిక చేస్తారని పార్టీ నేతలు అంటున్నారు.

# 6 గంటల పాటు ప్రశ్నల వర్షం..!

## రామ్‌చందర్‌తో లింకులపై ఆరా
## డ్రగ్స్ తీసుకోలేదన్న నటుడు నవదీప్
## రామ్‌చందర్‌తో పరిచయం మాత్రమే ఉందని వెల్లడి

హైదరాబాద్: మాదాపూర్ డ్రగ్స్ కేసులో సినీనటుడు నవదీప్ నార్కోటిక్స్ పోలీసుల విచారణ ముగిసింది. మత్తు పదార్థాలు విక్రయించే రామ్‌చందర్‌తో ఉన్న లింకులపై ప్రధానంగా ఆరా తీసినట్లు సమాచారం. సుమారు 6 గంటల పాటు నవదీప్‌ను విచారించారు. తానెప్పుడూ.. ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదని నటుడు నవదీప్ స్పష్టం చేశారు. ఏపీలోని వైజాగ్‌కు చెందిన రామ్‌చందర్‌తో పరిచయం మాత్రమే ఉందని.. అతనితో ఎలాంటి డ్రగ్స్ కొనుగోలు చేయలేదని తెలిపారు. హైదరాబాద్ సీసీఎస్‌లో నార్కోటిక్ అధికారుల ముందు విచారణకు హాజరైన అనంతరం బయటకు వచ్చిన నవదీప్ ఈ మేరకు వెల్లడించారు. డ్రగ్స్ కేసులో తనకు నోటీసులు ఇచ్చినందున విచారణకు వచ్చినట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులో సీపీ సీవీ ఆనంద్, ఎస్పీ సునీతా రెడ్డి నేతృత్వంలో నార్కోటిక్ బృందాలు బాగా పని చేస్తున్నాయని కితాబిచ్చారు. గతంలో ఒక పబ్‌ను నిర్వహించినందుకు పిలిచి విచారించారని.. గతంలో సిట్, ఈడీ విచారించిందని, ఇప్పుడు తెలంగాణ నార్కోటిక్ పోలీసులు విచారిస్తున్నారని వివరించారు. నార్కోటిక్ అధికారులు అడిగిన అన్ని వివరాలకు సమాధానాలు ఇచ్చానని.. అవసరం ఉంటే మళ్లీ పిలుస్తామని చెప్పారని స్పష్టం చేశారు. నేనెప్పుడూ.. ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదు. రామ్‌చందర్‌తో నాకు పరిచయం మాత్రమే ఉంది. అతనితో ఎలాంటి డ్రగ్స్ కొనుగోలు చేయలేదు. డ్రగ్స్ కేసులో నాకు నోటీసులు ఇచ్చినందున విచారణకు వచ్చాను. డ్రగ్స్ కేసులో సీపీ సీవీ ఆనంద్, ఎస్పీ సునీతా రెడ్డి నేతృత్వంలో నార్కోటిక్ బృందాలు బాగా పని చేస్తున్నాయి. గతంలో ఒక పబ్‌ను నిర్వహించినందుకు పిలిచి విచారించారు. గతంలో సిట్, ఈడీ విచారించింది. ఇప్పుడు తెలంగాణ నార్కోటిక్ పోలీసులు విచారిస్తున్నారు. నార్కోటిక్ అధికారులు అడిగిన అన్ని వివరాలకు సమాధానాలు ఇచ్చాను. అవసరం ఉంటే మళ్లీ పిలుస్తామని చెప్పారని అన్నారు. అతని నుంచి ఎలాంటి డ్రగ్స్ కొనలేదు అవసరమైతే మళ్లీ పిలుస్తామన్నారు ఇదిలా ఉండగా.. నవదీప్‌ను సుమారు 6 గంటల పాటు




విచారించిన నార్కోటిక్ బ్యూరో అధికారులు.. ఆయన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాల్ లిస్ట్ ముందుంచి.. నవదీప్ నుంచి పలు సమాచారం రాబట్టారు. మరోవైపు.. వాట్సాప్ చాటింగ్‌ను రిట్రీవ్ చేయనున్న అధికారులు.. డాటా అందిన తర్వాత మరోసారి నవదీప్‌ను విచారించే అవకాశం ఉంది. ముందస్తు బెయిల్ కోసం పిటిషన్..: ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం నవదీప్ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. ఈ నెల 19 వరకు అరెస్ట్ చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలంటూ పోలీసులను ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో నవదీప్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ నార్కోటిక్ పోలీసులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం మరోసారి విచారణ చేపట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. నవదీప్‌కు 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులను ఆదేశించింది. విచారణకు సహకరించాలని హీరో నవదీప్‌కు సూచించింది. ఈ మేరకు నవదీప్ నేడు నార్కోటిక్ పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు.

# వ్యవస్థలను తాకట్టు పెట్టేలా వ్యవహరించకూడదు

- మొదటిపేజీ తరువాయి

గురించి ఇలా మాట్లాడవచ్చా అని, వారి సీఎం కేసీఆర్‌ను అడిగితే చెబుతారంటూ పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఏదైనా మాట్లాడవచ్చు కానీ.. వ్యవస్థలను తాకట్టు పెట్టేలా వ్యవహరించకూడదంటూ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ.. ఏపీలో గత టీడీపీ హయాంలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబు అరెస్టు, తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాలపై మరోసారి ఘాటుగా స్పందించారు. ముఖ్యంగా చంద్రబాబు తాజాగా జడ్జితో తాను నీతిమంతుడినని చెప్పుకోవడం.. ఆయనకు తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మద్దతివ్వడంపై బొత్స ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా జీవితంలో ఉన్నవాళ్లు అవినీతి లేకుండా పాలన చేయాలంటూ బొత్స పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 371 కోట్లు ఇచ్చిన తర్వాత సీమెన్స్ ఇవ్వాల్సిన 2900 కోట్లు ఏమైయ్యాయంటూ ఆయన ప్రశ్నించారు. మధ్యలో డిజైన్ టెక్ కంపెనీ ఎందుకు వచ్చిందని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. సీమెన్స్ కంపెనీని తాము ఎప్పుడూ తప్పు పట్టలేదని బొత్స తెలిపారు. గుజరాత్లో సీమెన్స్ కంపెనీ నేరుగా ప్రాజెక్టు చేపట్టిందని, ఏపీలో అలా జరగలేదంటూ బొత్స సత్యనారాయణ వివరించారు. ఈ కేసులో ఎవరెవరి పాత్ర ఉందో అందరినీ నిందితులుగా చేరుస్తామని.. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాత చంద్రబాబు పాత్ర లేదని ఎలా చెబుతారంటూ బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.కాగా.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై స్పందించిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి.. చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమంటూ వ్యాఖ్యానించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ జరిగిందని, రాజకీయాల్లో ఇలాంటి తీరు సరికాదంటూ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయం చేయకూడదని.. రాజకీయం అంటే కక్షలు, కుట్రలు కాదని గుర్తించాలంటూ వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ టికెట్లు ఖరారు కాలేదు

- మొదటిపేజీ తరువాయి

కలగడంతో తమ పార్టీలో చేరడానికి ఇతర పార్టీల నేతలు ఉత్సాహం చూపిస్తున్నారని చెప్పారు. ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరతారని, వారి అనుభవాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తామని, పాతవారికి సమస్యలు లేకుండా సమన్వయంతో ముందుకెళ్తామని తెలిపారు. కొంతమంది కేసీఆర్‌ను చూసి రాజకీయం వద్దనుకుంటున్నారన్నారు. దాని వల్ల కేసీఆర్‌కు లాభమయ్యి.. ప్రజలకు నష్టం జరుగుతుందని, కాబట్టి పార్టీలో ఎవరన్నా గెలిచే అవకాశం ఉండి క్రియాశీలకంగా లేకపోతే వారి ఇంటికెళ్లి మాట్లాడి పోటీ చేయాలని విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని.. సామాజిక సమీకరణలను దృష్టిలో ఉంచుకొని.. జిల్లా స్వరూపం వంటి వాటి ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల్లోని అన్ని సామాజిక వర్గాలకు టికెట్లకు అవకాశం ఉంటుందన్నారు. మహిళలు, మైనారిటీలకు కూడా సముచిత స్థానం కల్పిస్తామన్నారు. మైనారిటీలకు మరిన్ని టికెట్లు ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారెవ్వరికీ బీఆర్ఎస్ ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆ సామాజిక వర్గాన్ని కేసీఆర్ దెబ్బతీశారన్నారు. కురుమ సామాజిక వర్గానికి కూడా బీఆర్ఎస్ టికెట్ ఇవ్వలేదని, కేసీఆర్ బుద్ధి ఎంత వంకర ఉందో అర్థమవుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో 86 మంది పక్కపార్టీల వాళ్లే ఉన్నారని, మంత్రులు కూడా పక్కపార్టీ నుంచి వచ్చిన వాళ్లేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాజకీయాల్లో ఏ పార్టీలో వాళ్లు ఆ పార్టీలో లేరని, సిద్ధాంతపరంగా ఉంటామన్న బీజేపీలో నిజమైన బీజేపీ వాళ్లు ఒక్కరన్నా ఉన్నారా అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు, జితేందర్ రెడ్డి, డీకే అరుణ, వివేక్, విజయశాంతి, విశ్వేశ్వర్ రెడ్డి వంటి వాళ్లు బీజేపీలో మొదటి నుంచి ఉన్నవారా అని అడిగారు. ప్రభుత్వంలో వెయ్యి పదవులు ఉంటాయని, కాబట్టి పార్టీ నాయకులను అందులో సర్దుబాటు చేసుకుంటామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఏ పదవైనా కాంగ్రెస్ అధికారంలో ఉంటే గౌరవంగా బతకవచ్చన్నారు. ఇవాళ తెలంగాణలో ఏ గౌరవం... స్వేచ్ఛ లేదని, రాష్ట్రంలో ఎందుకు బతికున్నా దేవుడా అన్నట్లుగా ఉందన్నారు. ప్రజలు స్వేచ్ఛను, సామాజిక న్యాయాన్ని, సమాన అభివృద్ధిని కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ప్రజలకు తక్షణ అవసరంగా ఉందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఎమర్జెన్సీలో, నిర్బంధంలో కాలం వెళ్లదీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తెలంగాణలో ప్రజలకు, పాలకులకు మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఇది ఉప్పెనలా కేసీఆర్ కుటుంబాన్ని కమ్మేస్తుందన్నారు.

# సంక్షేమానికి మారుపేరు తెలంగాణ రాష్ట్రం

**కోరుట్ల ఎమ్మెల్యే కె.విద్యాసాగర్ రావు**



**జగిత్యాల, సమ సమాజం:** దేశంలో సంక్షేమానికి మారుపేరుగా తెలంగాణ రాష్ట్రం ఉందని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.మెట్ పల్లి మండలంలోని రామలచ్చక్కపెట్ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన పెన్షన్ లబ్దిదారుల కార్డులు, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జడ్పీ చైర్మన్ వసంతతో కలిసి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఐటీ రంగంలో నేడు దేశంలో తెలంగాణ సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుందని మునుముందు ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను దీవించి అందరూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయి రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నల్ల తిరుపతి రెడ్డి , ఆర్డివో రాజేశ్వర్, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు: జిల్లా ఎస్పీ







**గణేష్ శోభాయాత్ర మార్గాల్లో సి.సి కెమెరాల ఏర్పాటు.**

**జగిత్యాల, సమ సమాజం:** గణేశ్ నిమజ్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమజ్జనమునకు సహకరించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ కోరారు. జగిత్యాల పట్టణంలో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాలైన టవర్ సర్కిల్, లద్దా కాజా, తీన్ ఖని, నిమజ్జనం జరిగే చింత కుంట చెరువు ప్రాంతాలను శనివారం ఎస్పీ భాస్కర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజిల్లా పోలీసు యంత్రాంగం చేసే సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలతోపాటు వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్ళ ను నిమజ్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖల సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ సూచించారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని ఆయన తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. వినాయక నిమజ్జనం శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని ఎస్పీ భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో ఎస్పీ వెంట డిఎస్పి వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, డి ఈ రాజేశ్వర్, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, ఆరిఫ్ అలీ ఖాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్రం ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# నైతిక బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**





**జగిత్యాల, సమ సమాజం:** ప్రజాస్వామ్యంలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు నైతిక బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో వివిధ విద్యాసంస్థల విద్యార్థులకు ప్రదర్శనలు, పద్య, పాట, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యకలాపాలలో భాగంగా భవిష్యత్ ఓటర్లు, యంగ్ ఓటర్లకు నాటక ప్రదర్శక పోటీలను నిర్వహించి ఎంపిక అయిన వారిని రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలు ప్రదర్శించడానికి ముగ్గురు చొప్పున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు, స్కిట్ లో 16, పాటల్లో 16, పద్యంలో 16 టీంలు పాల్గొని ప్రదర్శించారు. ప్రతీ ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కల్పించడంతో పాటు వినియోగించుకునే విధంగా పలు విధాలుగా అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జనవరి 1, ఏప్రిల్ 1, ఆగస్టు 1, అక్టోబర్ 1 నాటికీ 18 సంవత్సరాలు వచ్చే యువత వారి పేర్లను ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 లో వివరాలు సమర్పించి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతీ ఒక్కరు నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల నేపథ్యంలో భారత ప్రభుత్వం ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవు దినంగా ప్రకటిస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ముసలి వాళ్ళు కూడా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారని, పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం కొంత మేర తక్కువగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లోని ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా యువత వివరించాలని సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై కూడా విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు వారి ఓటు ఎవరికీ వెళ్ళింది అనే విషయాన్నీ తెలుసుకునేందుకు ఎన్నికల కమీషన్ వీ.వీ.ప్యాట్ లను ఏర్పాటు చేసి పరిశీలించుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్ తరాల వారు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

**విద్యార్థులు పోటీల్లో పాల్గొనడం అభినందనీయం :అదనపు కలెక్టర్.**

అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. 18 ఏళ్లు నిండ బోతున్న వారు కూడా ఓటు హక్కు కల్పించుకునేందుకు జాబితాలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ ఈ.డి, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి సాయి బాబా, ప్రిన్సిపాల్ అశోక్, వివిధ శాఖల అధికారులు, విద్యాసంస్థల అధికారులు, సిబ్బంది, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం





ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదింపజేసి మహిళా సాధికారితను కల్పించినందుకు మహిళా మోర్చా నాయకులు మహిళలు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు కౌన్సిలర్ చిరబోయిన హనుమంత్ యాదవ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఈదునూరు జ్యోతి పసుపులేటి మంజులారెడ్డి మూల రమాదేవి ఈదునూరు ప్రమీల బిజెపి నాయకులు మేడ బోయిన యాదగిరి ఇమ్మడి వెంకటేశ్వర్లు సుభాష్ రెడ్డి నిర్మల మల్లయ్య బోడ మల్లయ్య కొమ్ము నవిను అంకిరెడ్డి సురేష్ రెడ్డి రత్నాకర్ సోమనర్సమ్మ బండి ప్రమీల, పిట్టల అంజమ్మ, మారబోయిన ఉపేంద్ర, బొబ్బలి పద్మ సైదమ్మా సోమమ్మా వంగూరి మంజుల యకమ్మ, శోభ లావణ్యబండి బాలమ్మ తోట నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల, సమ సమాజం::** జాతీయ స్థాయిలో మహిళా రిజర్వేషన్ బిల్లుకై పోరాడి కేంద్ర క్యాబినెట్ మహిళ బిల్లు ఆమోదం తెలపడంలో కీలక పాత్ర పోషించిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మహిళా రిజర్వేషన్ బిల్లును సాధించిన సందర్భంగా శనివారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ కవిత తో భేటీ అయిన ఎమ్మెల్యే జగిత్యాల నియోజకవర్గం లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గూర్చి చర్చించారు..

# రైలు ప్రమాదంలో తెగిపడిన యువకుని చేయి కాలికి గాయం



**జగిత్యాల టౌన్/ సమ సమాజం:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం గోపాలరావుపల్లి %--% ఆరెపల్లి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద జరిగిన రైలు ప్రమాదంలో శనివారం సంపత్ అనే వ్యక్తి చేయి తెగిపోగా, కాలుకు తీవ్రగాయమైంది. స్థానికులు 108కి సమాచారం అందించాగా, 108 సిబ్బంది రాజు, సాంబయ్య సంఘటన స్థలానికి చేరుకొని రక్తపు మడుగులో ఉన్న సమ్మయ్యకు ప్రథమ చికిత్స అందించి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా యువకుని ప్రమాదానికి గురి అవడానికి గల కారణాలు తెలియ రాలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దక్షిణ మధ్య రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా గణనాథుని నవరాత్రి వేడుకలు





**సమ సమాజం:** జగిత్యాల పట్టణంలోని వివిధ వార్డులలో గణనాథుని నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయా మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆయా మండపాలకు భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. జగిత్యాల పట్టణంలోని 45 వ వార్డు శ్రీరామ్ నగర్ లో ఏర్పాటు చేసిన శివ తనయ భక్త బృందం మండపంలో శనివారం మహిళలు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మండప నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో వాడు కౌన్సిలర్ బొట్ల రాజు తో పాటు వార్డు యూత్, పెద్దలు పాల్గొన్నారు.

# హాకీ ఆకాడమికి ఎంపికైన విద్యార్థులకు సన్మానం



రుద్రంగి గ్రామానికి చెందిన దయ్యాల విజయ్ కుమార్,అనుముల సంతోష్ అనే విద్యార్థులు వనపర్తి హాకీ అకాడమీకి ఎంపిక కావడంతో వారిని ఈరోజు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జడ్పీటీసీ గట్ల మినయ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామానికి చెందిన విద్యార్థులు హాకీ క్రీడలో ప్రతిభ కనబరిచి వనపర్తి హాకీ ఆకాడమికి ఎంపిక కావడం చాలా అభినందనీయమని వారు ఇలాగే తమ ప్రతిభను మెరుగు పరుచుకుంటు క్రీడలలో రాణిస్తు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కేసిరెడ్డి నర్సారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి,నాయకులు మంచే రాజేశం,బండారి నర్సయ్య,మోతే నర్సయ్య, సింగరపు గంగరాజం,దయ్యాల పెద్దలు,దాసరి గంగరాజం,గెంటే ప్రశాంత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి శంకర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నుండి బి ఆర్ఎస్ లోకి చేరిక



**ఎల్బీనగర్‌సమ సమాజం:** హస్తినపురం డివిజన్ పరిధిలోని ఈదులకంటి రాంరెడ్డి గార్డెన్స్ నందు హస్తినపురం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి ఆధ్వర్యంలో దాదాపు 200 మంది కాంగ్రెస్ నాయకులు బారాస పార్టీలోకి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో చేరిక కావడం జరిగింది.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసే హరీష్ రెడ్డి,రోహిత్,సురేష్ యాదవ్,మహేష్,శ్రీహరి,శరత్,వేణు,ప్రశాంత్,శ్రీనిధి మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఆశయాలు,వారు చేసే అభివృద్ధి నచ్చి తెరాస పార్టీలోకి చేరిక కావడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బారాస పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి ఇట్టి పార్టీలో యువత చేరడం జరుగుతుంది అని తెలిపారు.బారాస పార్టీ ప్రధాన లక్ష్యమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు,సాధించుకున్న తెలంగాణలో అన్ని రంగాల్లో గొప్ప విజయాలను పార్టీ సాధించిందని తెలిపారు.గడిచిన సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అద్భుతాలు సాధించింది.విజయాల దిశగా దూసుకెళ్లింది.మంచినీరు,సాగునీరు,సంక్షేమం,విద్యుత్,వ్యవసాయం,పరిశ్రమలు తదితర రంగాల్లో గొప్ప విజయాలు అందుకుంది.బారాస పార్టీ సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచేలా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూధనరెడ్డి,మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త శ్రీనివాస్ యాదవ్,హస్తినపురం డివిజన్ బారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి,దేరంగుల కృష్ణ,శివారెడ్డి,నాగిరెడ్డి,సాయి,విజయ్,మహేష్ మరియు సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,వివిధ కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పలు విభాగాల కమిటీ సభ్యులు,మహిళలు, మరియు ముఖ్య నాయకులు బస్తీవాసులు పాల్గొన్నారు.

# గణేష్ ని మండపాల వద్ద ప్రత్యేక పూజలు మేయర్



**మహేశ్వరం సమ సమాజం:**ంగ్ పేట్, బాలాపూర్, మీర్ పేట్, జిల్లెల్ గూడా, నాదర్ గుల్ లలోని పలు గణేషుని మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి . ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల సుధాకర్ రెడ్డి, పేతుళ్ళ ఆనంద్ రెడ్డి, ఇక్కే శ్రీను, పొరెడ్డి సురేందర్ రెడ్డి మరియు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# మా కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్



**మహేశ్వరం సమ సమాజం:** హిందూ బంధువులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలపై ఆక్రోశం ఏందుకు? మంత్రి సబితమ్మ పాలనలో ప్రజాస్వామ్యం కూని - పోలీస్ రాజ్యం నడుస్తోంది. మీర్పేట్ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ కార్పొరేటర్ అనుచరుల వీరంగంపై అందెల శ్రీరాములు గరంగరం . మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లో నందిహిల్స్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం నిర్వాహకులపై స్థానిక బీ.ఆర్.ఎస్ కార్పొరేటర్ మరియు మైనార్టీ సెల్ అధ్యక్షులు తన అనుచరులతో కలిసి నిర్వాహన కమిటీపై దాడి చేశారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు మరియు పలు గణేష్ మండపాల నిర్వాహక కమిటీ సభ్యులు, అందరూ నిరసన తెలిపారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసినందుకు హిందూ బంధువులందరూ దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మంత్రి సబితమ్మను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఫ్లోర్ లీడర్ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్ వీరాకర్ణరెడ్డి, గూడెపు ఇంద్రసేన, గౌర శీను, బంగారు అనిత ప్రభాకర్, మీర్పేట్ కార్పొరేటర్లు .. కీసర గోవర్ధన్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, శ్రవణ్, కరుణానిధి, నరసింహ యాదవ్ సహా తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు రాజపేట మండలానికి చెందిన డబ్బు కళాకారులు డప్పు కళ్యాణి నిన్న మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు

**ఆలేరు సమ సమాజం:**ఆలేరు నియోజకవర్గం లో, రాజపేట మండలం రాజపేట పట్టణానికి చెందిన డప్పు సత్తవ్వ కూతురు డప్పు కళ్యాణి నిన్న సాయంత్రం మృతి చెందింది వారి కుటుంబానికి ఈరోజు జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసి డప్పు కళ్యాణి పార్థవదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున అన్ని విధాల ఆదుకుంటామని మనోధైర్యం చెప్పినారు జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు బీజేవైఎం రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్ గౌడ్ ఎర్ర గోకుల నవీన్ స్థానిక ఎంపిటిసి రాజపేట, దాచేపల్లి రాజు కుమ్మరి లక్ష్మణ్ ఎర్ర గోకుల హనుమంతు కాయితి బాల్రెడ్డి సంగెం వేణు సాధన బోయిన శంకర్ చిగుళ్ల బీరప్ప కోయ మధు య గణేష్ నాయక్ గౌటే రాజు గద్దె లక్ష్మణ్ సంగెం కుమార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా సామర్థ్యాలు అందించడం ప్రభుత్వ చట్టబద్ధ బాధ్యత

**రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నేతలు**



**భువనగిరి సమ సమాజం:** సెప్టెంబర్ 23న భువనగిరి కేంద్రంలో వెటర్నరీ కార్యాలయం నందు నాణ్యమైన విద్య పిల్లల హక్కు ""విద్య సామర్థ్యలు అందించటం ప్రభుత్వ చట్టభద్ద భాద్యత""" అనే అంశం ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వివిధ ప్రజా సంఘాల బాధ్యులు మాట్లాడుతూ జిల్లాలో దిగజారిన విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ విద్యా సామర్థ్యాలు అందించడం ప్రభుత్వ చట్టబద్ధ బాధ్యతగాగుర్తించాలని డిమాండ్ చేశారు! పాఠశాల విద్యా వ్యవస్థలో %ఖణ×ూజు% ఆధారంగా రాష్ట్రాలు మరియు జిల్లాల వారీగా పనితీరును లెక్కిస్తూ కేంద్ర ప్రభుత్వం "పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ %ఖౌ+× 2.0 2021-2022ఠ%" ను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా పనితీరును గమనించినట్లయితే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో మొత్తం 290 పాయింట్లకు 100 పాయింట్లతో మనరాష్ట్రం 28వ స్థానం, దేశంలోఉన్న 748 జిల్లాలకు గాను 697వ స్థానంలో యాదాద్రి జిల్లా నిలవడం ఆందోళన కలిగించే విషయం, ఇక పరిశీలించిన ఆరు అంశాలలో మొత్తం 600 పాయింట్లకు 297 పాయింట్లతో దేశంలో 622వస్థానంలోనిలిచింది. నవంబర్,2021 లో దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ అచీవ్ మెంట్ సర్వే (%చీూూ%) ప్రకారం మన జిల్లాలో విద్యా సామర్థ్యాలను పరిశీలించినట్లయితే ఎనిమిదవ తరగతి విద్యార్థులు తెలుగు లో 45 శాతం, లెక్కలలో 31 శాతం, సామాన్య శాస్త్రం లో33 శాతం మరియు సాంఘీక శాస్త్రం లో 33 శాతం మరియు పదవ తరగతి విద్యార్థులు తెలుగు లో 38 శాతం, లెక్కలలో 29 శాతం, సామాన్య శాస్త్రం లో33 శాతం, సాంఘీక శాస్త్రం లో 34 శాతం మరియు ఇంగ్లీషు లో48 శాతం మాత్రమే తరగతి వారి విద్యా సామర్థ్యాలు కలిగి ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు ఇంకా ఎక్కువ ఆందోళనకరంగా ఉన్నాయి. ఎస్.సి విద్యార్థులు 28 నుండి 51 శాతం , ఎస్టీ విద్యార్థులు 27 నుండి 43 శాతం , బీసీ విద్యార్థులు 28 నుండి 49 శాతం మాత్రమే విద్యా సామర్థ్యాలు కలిగి ఉన్నారు. ఇదే నివేదిక లో ప్రైవేటు పాఠశాలల విద్యా సామర్థ్యాలను పరిశీలించితే కొంచెం అటు ఇటు తప్ప పెద్దగా ఏమీ తేడా కనిపించడం లేదు. తెలంగాణ రాష్ట్రం మొత్తంగా 'అభ్యసన ఫలితాల'లో చూసినట్లియితే 204 పాయింట్లకు కేవలం 36.6 పాయింట్లతో దేశంలో 35వ స్థానంలో నిలువడం ఆందోళన కలిగించే విషయం. ఒక్క మేఘాలయ మాత్రమే తెలంగాణ కన్నా వెనుకబడి వుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో 6 నుండి 9 తరగతులు చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను సామాజిక పరిశీలన చేయగా తరగతి వారి సామర్థ్యాల లో చాలా వెనుకబడి ఉన్నారని తెలిసింది. ఈ నివేదికల సారాంశం అంతా కూడా తెలంగాణలో విద్యా వ్యవస్థ పెద్ద సంక్షోభంలో ఉంది అని అర్థం అవుతుంది. నాణ్యమైన విద్యను అందించకపోవడం మూలంగా ప్రజలు ఎదుర్కొనే అనేక సామాజిక వెనుకబాటుకు ప్రభుత్వాలు బాధ్యత వహించ వలసి ఉంటుంది. ముఖ్యంగా తరతరాల వెనుకబాటుతనం కొనసాగుతుంది. తీవ్రమైన ఆర్థిక సామాజిక అసమానతలు కొనసాగుతాయి. రాజ్యాంగ స్ఫూర్తి అయిన సామాజిక న్యాయం అందకుండ ఉన్న అసమానలతో పాటు నూతన అసమానతలు పెరుగుతాయి. నైపుణ్యత లేని అసంఘటిత కార్మికులుగా, తక్కువ వేతనాలతో పేదరికం విషవలయంలోకి నెట్టబడతారు. నాణ్యమైన విద్య అందించకపోవడం అంటే రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలి. నాణ్యమైన విద్యను అందించే గ్యారంటీ ప్రభుత్వం చట్ట బద్ధ బాధ్యత గా తీసుకోవాలి. రాష్ట్రం లో ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుచున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక మీద తక్షణ చర్యలు చేపట్టాలి. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రజా ప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు చేపట్టె వరకు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి.

**నాణ్యమైన విద్య కోసం ఉద్యమించడం సమానత కోసం పోరాటమే.**

పిల్లలకు విద్యా సామర్థ్యాలు అందకపోవడం నూతన సామాజిక అసమానతలకు దారితీస్తుంది. నాణ్యమైన విద్య అందించకపోవడం అంటే రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలి. నాణ్యమైన విద్యను అందించే గ్యారంటీ ప్రభుత్వం చట్ట బద్ధ బాధ్యత గా తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమాని ఎర్ర శివరాజు సమన్వయం చేయగా యం.వి.ఎఫ్ స్టేట్ కో. ఆర్డినేటర్ జె భాస్కర్, సిఎసియల్ రాష్ట్ర కన్వినర్ నిమ్మయ్య, సి.ఆర్.పి.ఎఫ్ సెక్రటరీ వి. వి. రావు, కె మల్లేశం జిల్లా కన్వినర్ ఎ వినోదుకుమార్, %ూ×ూూ% జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, మదర్స్ అసోసియేషన్ బి రాంబాయి, , సరోజినీ, రాధా, యాత్ర శివలింగం, పిలుపు అమరేందర్ రెడ్డి, పార మమత, షార్ప్ శ్రీరాములు, గాడ్స్ హార్ట్ ఫర్ ది నేషన్ స్టాన్లీ, స్కిడ్ భాను, డియస్పి నల్ల నరేందర్, వైస్సార్ టీపీ కన్వినర్ ఎండీ అత్తహర్, బి యస్ పి బట్టు రామచంద్రయ్య, రవీనందన్, రిటైర్డ్ టీచర్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి, క్రిస్టాపర్, రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని కోల్పోయిన చిన్నారులకు కే.వి.ఎస్ అండగా నిలిచింది



**చౌటుప్పల్ సెప్టెంబర్ 23 సమ సమాజం:**చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన ఆరో వార్డు ఇట్టగోని లింగస్వామి భార్య లలిత గత కొన్ని రోజులుగా గుండె సమస్య తో బాధపడుతూ గతవారం మృతి చెందారుంది. ఈ యొక్క దంపతులకు ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. నిరుపేద కుటుంబంలో అనుకోకుండా భార్య లలితకు గుండె సంబంధిత వ్యాధితో చాలాకాలంగా బాధపడుతూ గత ఏడు రోజుల క్రితం లలిత మరణించడం జరిగింది. దీనితో ఆ యొక్క చిన్న పిల్లలకు తల్లిదూరం కావడంతో తీవ్ర శోకంలో మునిగిపోవడం జరిగింది. ఈ విషయం కెవిఎస్ సేవా ట్రస్ట్ గౌరవ సలహాదారుడు, తంగడపల్లి మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకర్ చారి కెవిఎస్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రవణ్ కుమార్ కి తెలపడంతో వెంటనే స్పందించారు. సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రావణ్ కుమార్ దాతలు గాంధీ సేవ ట్రస్ట్ శ్యాంసుందర్ రెడ్డి, నిమ్మల అచ్చయ్య, ముమ్మడి శివ కుమార్ చారి సహకారంతో దశదినకర్మలకు 50 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రావణ్ కుమార్ దాత కొంతమ్ భాస్కర్ రెడ్డి సహకారం తొ ఆ కుటుంబ సభ్యులకు ఖర్చులకోసం 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సహాయంతో ఆ కుటుంబానికి అండగా నిలిచి తల్లి లేని చిన్నారులకు తన ట్రస్టు ద్వారా చదివించడానికి తన ట్రస్ట్ చిన్నారులకు పూర్తి సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ సభ్యులు ఊదరి రాజ్ కుమార్, ఆరో వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు, రావుల లింగస్వామి, గ్యార సుధాకర్,ప్రెస్ సభ్యులు జిట్టా లక్ష్మణ్,శ్రీను,బియ్య చక్రి,నాగరాజు గ్రామస్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నల్లగొండ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం సర్వసభ్య సమావేశం...

**జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్**



**సమ సమాజం:** టీఎన్జీవోస్ భవన్ లో నల్గొండ జిల్లా స్థాయి మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం సర్వసభ్య సమావేశము జరిగినది. నల్గొండ జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల నుండి ఉద్యోగులు హాజరైనారు. ఇట్టి కార్యక్రమానికి నల్గొండ జిల్లా టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఎం శ్రవణ్ కుమార్ కోశాధికారి మేడి జయరావు పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు తిరినగరు రమాదేవి పట్టణ సహాధ్యక్షురాలు టి రేణుక పట్టణ కోశాధికారి భీమనపల్లి దుర్గయ్య పశుసంవర్ధక శాఖ ంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ధీరావత్ సైదులు నాయక్ మరియు మున్సిపల్ ఎంప్లాయిస్ రాష్ట్ర కన్వీనర్ జీ ప్రభాకర్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఉద్యోగస్తుల సమస్యల పట్ల అన్ని విషయాలను చర్చించి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమిస్తామని ఉద్యోగస్తుల శ్రేయసే మా ధ్యేయమని తెలంగాణ సహకారం చేసిన గౌరవనీయులు కేసీఆర్ కి రాష్ట్ర ప్రభుత్వానికి బాసటగా నిలుస్తామని తెలియజేశారు. నూతన కమిటీ మున్సిపల్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులుగా పి ప్రభాకర్ కార్యదర్శిగా ఎం సుమన్ సహాధ్యక్షులుగా ఖజారిఫుద్దీన్ కోశాధికారిగా జి శ్యామ్ ఉపాధ్యక్షులుగా ఎంఎ రషీద్ కే విజయ్ కుమార్ ఆర్ కళ్యాణి మరియు సహాయ కార్యదర్శులుగా కే యాదయ్య జివి రామచంద్రరావు శ్రీమతి వెంకటరమణ ఆఫీస్ కార్యదర్శిగా ఎన్ జోజి స్పోర్ట్స్ కార్యదర్శిగా సిహెచ్ శ్రీ రాములు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి యాదగిరి పబ్లిసిటీ సెక్రటరీగా ఎం శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎస్ లింగయ్య వి సాయి బాబా పి సరిత సిహెచ్ భవాని ఎన్నికయ్యారు. వీరికి టీఎన్జీవోస్ నల్గొండ జిల్లా యూనియన్ హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది.

# బోడుప్పల్ రాజలింగం కాలనీ ఫేస్-1 లో సిసి రోడ్డు శంకుస్థాపన

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ సామల బుచ్చిరెడ్డి**

**- ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతర కృషి - కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ గౌడ్**



**మేడిపల్లి సమ సమాజం:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని రాజలింగం కాలనీ ఫేస్-1 లో కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేయర్ సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. కొత్త దుర్గమ్మ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానని,రాజలింగం కాలనీ ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నాణ్యతలో రాజీ పడకుండా సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్, రాజలింగం కాలనీ పేజ్ వన్ అధ్యక్షుడు మల్లేష్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in